భౌతిక రూపురేఖలు నిమ్నోన్నతాలు పరీవాహం

1. హిమాలయాలు అతి తరుణ _____ పర్వతాలు.
2. ప్రస్తుతం హిమాలయాలు ఉన్న భూభాగంలో ఒకప్పుడు _____సముద్రం ఉండేది.
3. _____ రాష్ట్రం నుంచి _____రాష్ట్రం వరకు భారతదేశం ఉత్తర సరిహద్దు భూభాగంలో హిమాలయ పర్వతాలు విస్తరించి ఉన్నాయి.
4. హిమాలయ పర్వతాల పొడవు _____ కి.మీ.
5. అత్యున్నత హిమాలయాలను _____ అని కూడా అంటారు.
6. k_2 శిఖరం _____ శ్రేణిలో ఉంది.
7. భారతదేశంలోని హిమాలయాల్లో అతి ఎత్తైన శిఖరం _____.
8. పామీరు పీఠభూమి _____లో ఉంది.
9. భారతదేశంలో బృహత్ మైదానాల పొడవు ___
10. నూతనంగా ఏర్పడిన ఒండలి మైదానాన్ని _____ అని పిలుస్తారు.
11. టెరాయి అంటే _____.
12. _____ పీఠభూమి చివర బుందేల్‌ఖండ్ ఉన్నత భూమి ఉంది.
13. ద్వీపకల్ప పీఠభూమి కొద్దిగా _____ కు వాలింది.
14. భారతదేశ ద్వీపకల్పంలో ఎత్తైన శిఖరం _____.
15. దక్కన్ పీఠభూమికి ఉత్తర సరిహద్దుగా _____ ఉంది.
16. పగులు లోయలో ప్రవహిస్తున్న నది _____.
17. _____ , _____ నదుల కలయిక వల్ల గంగానది ఏర్పడింది.
18. ప్రపంచంలో అతి ఎత్తయిన శిఖరం _____.
19. హిమాద్రి, పిర్‌పంజాల్ శ్రేణుల మధ్య _____ లోయ ఉంది.
20. వేసవి విశ్రాంతి స్థావరమైన సిమ్లా _____ శ్రేణిలో ఉంది.
21. బాహ్య హిమాలయాలను అరుణాచల్‌ప్రదేశ్‌లో _____ కొండలని పిలుస్తారు.
22. ప్రపంచంలో అతి ఎత్తైన రెండో శిఖరం _____.
23. ప్రపంచంలో అతి ఎత్తైన పీఠభూమి _____.
24. ద్వీపకల్ప పీఠభూమికి, హిమాలయాలకు మధ్య _____ మైదానాలున్నాయి.
25. మడ అడవులను _____వనాలంటారు.
26. _____ నది మాల్వా, దక్కన్ పీఠభూములను వేరు చేస్తుంది.
27. ఆరావళి శ్రేణిలో అతి ఎత్తయిన శిఖరం _____.

28. పశ్చిమ కనుమలను _____ శ్రేణి అని పిలుస్తారు.
29. దొడబెట్ట శిఖరం _____ నగర సమీపంలో ఉంది.
30. ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తయిన శిఖరం __
31 _____ ఎడారిని 'భారతదేశ గొప్ప ఎడారి'గా పిలుస్తారు.
32. గంగా నదిని బంగ్లాదేశ్‌లో _____ నదిగా పిలుస్తారు.
33. ద్వీపకల్ప నదుల్లో పెద్ద నది _____.
34. కనుమ అంటే _____.
35. డూన్ అంటే _____.
36. భంగర్ అంటే _____.
37. కల్లార్ అంటే _____.
38. భాబర్ అంటే _____.
39. మైదానం అంటే _____.

జవాబులు

1. ముడత; 2. టెథిస్; 3. జమ్మూకాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్; 4. 2,400; 5. హిమాద్రి; 6. కారాకోరం శ్రేణి; 7. k_2 శిఖరం; 8. ట్రాన్స్ హిమాలయాలు ; 9. 3,200 కి.మీ; 10. ఖాదర్; 11. భాబర్ మండలం కింద ఉన్న చిత్తడి నేల; 12.మాల్వా; 13. తూర్పుదిశకు; 14. అనైముడి; 15. సాత్పురా పర్వతశ్రేణి; 16. నర్మద; 17. అలకనంద, భగీరథి; 18. ఎవరెస్ట్; 19. కాశ్మీర్; 20. ధాల్‌ధార్; 21. మిష్మి; 22. k_2 శిఖరం; 23. పామీరు పీఠభూమి/ టిబెట్; 24. గంగ-సింధు; 25. సుందర; 26. నర్మదా; 27. గురుశికార్; 28. సహ్యాద్రి; 29. ఊటీ; 30. అనైముడి; 31. థార్ ; 32. పద్మా; 33. గోదావరి; 34. పర్వత శ్రేణుల్లో సహజంగా ఏర్పడిన సన్నని దారి; 35. సమతల భూభాగం ఉన్న డ్రైయ్యలోయ; 36. పూర్వ కాలంలో ఏర్పడిన ఒండలి మైదానం; 37. శుష్క ప్రదేశాల్లోని చవుడు, లవణీయ, స్పటికీయ భూభాగం; 38. గులకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర మండలం; 39. సమతలంగా ఉన్న విశాల ప్రాంతం.

ముఖ్య ప్రశ్నలు

4-మార్కులు

1. హిమాలయాల ప్రాముఖ్యాన్ని వర్ణించండి?
2. తూర్పు పశ్చిమతీర మైదానాలను గురించి వివరించండి?

2-మార్కులు

1. హిమాలయాల్లోని ముఖ్య శిఖరాలను పేర్కొనండి?
2. హిమాలయాల్లో సమాంతర శ్రేణులను పేర్కొనండి?
3. ద్వీపకల్ప పీఠభూమిలోని ముఖ్య నదీ వ్యవస్థలను పేర్కొనండి?

1-మార్కు

1. కనుమలంటే ఏమిటి?
2. డూన్ అంటే ఏమిటి?
3. టెరాయి అంటే ఏమిటి?
4. మైదానం అంటే ఏమిటి?
5. బృహత్ మైదానాల్లోని మూడు ప్రధాన నదీ వ్యవస్థలను తెలపండి?